క్లుప్తంగా

మొరం అక్రమంగా తరలిస్తే చర్యలు : ఎస్సై

దామెర: మొరం అక్రమంగా తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై కొంక అశోక్ హెచ్చరించారు. మండలంలోని ఊరుగొండ సమీపంలో గురువారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న క్రమంలో పసరుగొండ శివారు నుంచి మొరం తరలిస్తున్న ఒక టిప్పర్, ట్రాక్టర్‌ను గుర్తించామన్నారు. దీంతో మొరం తీస్తున్న స్థలం వద్దకు వెళ్లి పరిశీలించగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నట్లు నిర్ధారించినట్లు చెప్పారు. కాగా టిప్పర్, ట్రాక్టర్, జేసీబీని స్వాధీనం చేసుకుని సంబంధిత యజమానులు ఓర్సు సమ్మయ్య, ఒడిదోలు మల్లయ్యపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై తెలిపారు.

పసరగొండ వాసికి డాక్టరేట్ ప్రదానం



దామెర: మండలంలోని పసరగొండకు చెందిన ఐత చేరాలును డాక్టరేట్ వరించింది. కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ మరియు బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో ఆయన డాక్టరేట్ పొందారు. ఎఫెక్టివ్‌నెస్ ఆఫ్ కస్టమర్ సర్వీసెస్ ఇన్ కమర్షియల్ బ్యాంక్స్–ఏ కంపేరిటివ్ స్టడీ అనే అంశంపై వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో పరిశోధన నిర్వహించి గ్రంథాన్ని సమర్పించారు. విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. సత్యవతి పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించగా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య, ఎంపీటీసీ శనిగరం కళాసుధాకర్, గ్రామస్తులు అభినందించారు.

ఎన్‌హెచ్‌ఆర్సీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడి నియామకం



పరకాల: జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షుడిగా పరకాల పట్టణానికి చెందిన చంద్రగిరి సునీల్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడిగ శ్రీనివాస్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో జరిగే అవినీతి, అక్రమాలను వెలికితీసి వాటిని న్యాయస్థానాల ద్వారా అరికట్టేందుకు రాజీలేని పోరాటాలు చేయడంతో పాటు లీగల్ ప్రొసీజర్‌తో మానవ హక్కుల ఉల్లంఘనను నిర్మూలించేందుకు నిస్వార్థంగా పనిచేయాలని, ఎన్‌హెచ్‌ఆర్సీ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.

పూర్వవైభవం తీసుకొస్తాం



పరకాల: తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని టీడీపీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, కుడా మాజీ చైర్మన్ గట్టు ప్రసాద్‌బాబు అన్నారు. పట్టణంలో గురువారం జరిగిన పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు కొంత గడువు ఇచ్చిన అనంతరం తాము ప్రజల తరుపున స్పందిస్తామని అన్నారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ మొక్కిరాల జనార్దన్ టీడీపీ వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు శ్రీధర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సురేష్, బీసీ నాయకులు వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, శ్రీనివాస్, నగేష్ పాల్గొన్నారు.

శ్రీరాముడి పూజిత అక్షింతల అందజేత



హన్మకొండ కల్చరల్: అయోధ్య శ్రీరాముడి పూజిత అక్షింతల వితరణలో భాగంగా శ్రీరామ తీర్థ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండ చిన్నకోవెల దేవాలయం నుంచి మేళతాళాలు, మంగళ హారతులతో ఊరేగింపుగా గురువారం తీసుకువచ్చి దొప్ప నరసింహాస్వామి దేవాలయానికి అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో పింగిలి ప్రవీణ్‌కుమార్, చీకటి రాజు, అడ్లూరి మల్లికార్జున్, నాగపూరి రాజు, రావుల కార్ సురేష్, వేణు, మచ్చ రాజు, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

పూజిత అక్షింతల కలశ స్వాగత ర్యాలీ

మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వరస్వామి ఆలయం నుంచి మడికొండలోని శివాలయం వరకు అయోధ్య నుంచి వచ్చిన శ్రీరామ్‌లీలా పూజిత అక్షింతల కలశ స్వాగత ర్యాలీని మడికొండలో గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పానగోటి వెంకట్‌రావు, గడ్డం మహేందర్, ఆవాల నరోత్తమ్‌రెడ్డి, తాటిరెడ్డి రవీందర్‌రెడ్డి, దొంతుల ప్రవీణ్, ఎలగొండ శివ, గడప శివకుమార్, నిఖిల్ రావు, వసుకల మౌళి, దార ధనుంజయ్, అన్వేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



వేలేరు : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



ఐనవోలులో..



ధర్మసాగర్ : కౌంటర్లను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్

‘ప్రజాపాలన’లో దరఖాస్తుల వెల్లువ

- ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసిన అధికారులు
- గ్రామపంచాయతీలను సందర్శించిన ఎమ్మెల్యే, ట్రైనీ కలెక్టర్



శాయంపేట : ఆరెపల్లి గ్రామంలో దివ్యాంగురాలి నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారులు

ఎల్కతుర్తి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. భీమదేవరపల్లి మండలంలోని బొల్లోనిపల్లి, చంటయ్యపల్లి, గొల్లపల్లి, రామ్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమాన్ని శిక్షణ కలెక్టర్ శ్రద్ధాశుక్లా పరిశీలించారు. అలాగే ఎల్కతుర్తి మండలంలోని శాంతినగర్, ఆరేపల్లి గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసిన అధికారులూ.. గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అలాగే ఎల్కతుర్తి మండలంలోని రెండు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లను డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్ పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీఓ సునీత, ఏపీఎం రవీందర్, ఏపీఓ అనిత, భీమదేవరపల్లి తహసీల్దార్ వెంకటభాస్కర్, ఎంపీడీఓ భాస్కర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధర్మసాగర్‌లో..

ధర్మసాగర్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అన్నారు. ఈ సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లను జెడ్పీసీఈఓ వెంకటేశ్వర్‌రావు, మండల స్పెషల్ ఆఫీస్ శ్రీనివాస్‌రావుతో కలిసి సందర్శించారు. ఏలాంటి సమస్యలు తలెత్తకుండా దరఖాస్తుల స్వీకరణ సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. నర్సింగరావుపల్లి, కేశవనగర్ గ్రామాల్లో ఎంపీడీఓ జవహర్‌రెడ్డి, రాయిగూడెం, కాశగూడెం గ్రామాల్లో తహసీల్దార్ సదానందం ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని లింగమోరిగూడెం, రాంగనర్ గ్రామాల్లో గురువారం ప్రారంభమైంది. అధికారులు గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. రేషన్ కార్డు బైఫర్‌కేషన్ విషయంలో అస్పష్టత ఉండటంతో పలువురు దరఖాస్తు ఎలా చేసుకోవాలని అధికారులను అడిగారు. లింగమోరిగూడెం టీం లీడర్, తహసీల్దార్ విక్రమ్‌కుమార్ 124 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలుపగా, రాంనగర్ టీం లీడర్, ఎంపీడీఓ వెంకటరమణ 151 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. మండల ప్రత్యేక అధికారి, డీసీఓ నాగేశ్వర్‌రావు, జెడ్పీవైస్ చైర్మన్ గజ్జెల శ్రీనివాస్, ఏఓ కవిత, ఎంపీఓ రఘుపతిరెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసరావు, వెంకట్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేలేరులో..

వేలేరు : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందించాలనే లక్ష్యంతో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా అన్నారు. మండలంలోని చింతలతండా, బండతండా గ్రామాల్లోని ఏర్పాటు చేసి గ్రామసభలను పరిశీలించారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొత్తగట్టు, లింగమడుగుపల్లి గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కౌంటర్లలో సిబ్బంది సంయమనంతో ఉండాలని అన్నారు. లింగమడుగుపల్లిలో జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్‌ఆఫీసర్ రామ్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజేందర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నడికూడలో..

నడికూడ : మండలంలోని నర్సక్కపల్లి, నార్లపూర్, కాకొండ, సర్వపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. మొదటి రోజు కాకొండ –132, సర్వపూర్–18, నర్సక్కపల్లి–55, నార్లపూర్ –123, మొత్తం 328 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటనారాయణ, ఎంపీఓ సయ్యద్ అఫ్జల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల్లో నెట్టిన బీఆర్‌ఎస్



దరఖాస్తు ఫారం అందజేస్తున్న ఎమ్మెల్యే

శాయంపేట : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సమయంలో మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణ రాష్ట్రం బీఆర్‌ఎస్ పార్టీ అధికారం చేపట్టి అప్పుల్లో నెట్టిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం సర్పంచ్ రవి అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభ నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం రోజునే రెండు గ్యారెంటీ పథకాలపై సంతకాలు చేసి గఅమలు చేశారని గుర్తు చేశారు. ప్రజాపాలన గ్రామసభల ద్వారా దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందజేస్తామన్నారు. శాయంపేటకు 108 అంబులెన్స్ అతి త్వరలో సమకూర్చుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, సర్పంచ్ రవి ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు. మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, తహసీల్దార్ సుభాషిణి, ఎంపీఓ రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.



నడికూడ : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారి



ఆత్మకూరు : దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



ఎల్కతుర్తి : దరఖాస్తు కౌంటర్లను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్



ఎల్కతుర్తి : రాంనగర్ కౌంటర్‌ను పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్ శ్రద్ధాశుక్లా

ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది



పరకాల : చిన్నారితో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



శాయంపేట: పండ్లు పంపిణీ చేస్తున్న బుచ్చిరెడ్డి



వేలేరు : నినాదాలు చేస్తున్న నాయకులు



ధర్మసాగర్ : పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ప్రసాద్



ఎల్కతుర్తిలో..



ఐనవోలులో..



కమలాపూర్ : జెండా ఎగురవేస్తున్న నాయకులు



దామెరలో..

పరకాల: దేశ వ్యతిరేక వాదుల నుంచి దేశాన్ని కాపాడేందుకు రాజీవ్‌గాంధీ, ఇందిరా గాంధీ ప్రాణ త్యాగం చేశారని, అలాంటి మహోన్నత చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేయించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల శ్రేయస్సు, పురోగతి కోసం పనిచేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు పదేళ్ల తర్వాత అధికారం ఇచ్చిన రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాపాలన అంటే ఏంటో చూపించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. పరకాల ఎంపీపీ స్వర్ణలత, మాజీ జెడ్పీటీసీ పాడి కల్పనాదేవి, కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, నాయకులు రాజేశ్వర్‌రావు, రంజాన్‌అలీ, చంద్రమౌళి, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం, నాగరాజు, ప్రతాప్‌రెడ్డి, రవీందర్, సుమన్ పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లో, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం ప్రయాణికులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. రాజేశ్వర్‌రావు, సంతాజీ, శ్రీకాంత్, సుమన్‌గౌడ్, అనీల్‌కుమార్, సురేందర్, వెంకటేష్, రాజయ్య, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

దామెర: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పొలెపాక శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు మన్నెం ప్రకాశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుర్శెట్టి భిక్షపతి, ఉప సర్పంచ్ నాగేశ్వర్‌రావు, సీనియర్ నాయకుడు పోచయ్య, మండల యూత్ అధ్యక్షుడు సుధాకర్, నాయకులు కోటి, సాయికృష్ణ, భిక్షపతి, కిరణ్, లింగయ్య, కట్టయ్య, కనకయ్య, రతన్, రజినీకర్, రవి, కొమ్మాలు పాల్గొన్నారు.

కమలాపూర్: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం కమలాపూర్, అంబాల గ్రామాల్లో ఘనంగా నిర్వహించి పార్టీ జెండాలు ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా జమ్మికుంట ఏఎంసీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి హాజరై జెండా ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు చరణ్‌పటేల్, టీపీసీసీ కోఆర్డినేటర్ రవీందర్, హుజూరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలయ్యగౌడ్, నాయకులు హనుమాన్‌ప్రసాద్, ప్రభాకర్, రాజిరెడ్డి, భిక్షపతి, వంశీధర్‌రావు, శివకృష్ణగౌడ్, విజయ, కనుకరత్నం, వీరేశం, నర్సింగం, కృష్ణమూర్తి, మనోజ్, రజిత, సయ్యద్ వలీ, వెంకటేశ్వర్లు, వినయ్, విద్యాసాగర్, లక్ష్మీనారాయణ, నాగరాజు, దిలీప్, శివకుమార్, సారయ్య, శ్రీను, కృష్ణస్వామి, వీరస్వామిగౌడ్, వీరయ్యగౌడ్ పాల్గొన్నారు.

ఐనవోలు: మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాపూర్‌లో నందనం సొసైటీ డైరెక్టర్ చిరంజీవి జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్, గ్రామ అధ్యక్షుడు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ధర్మసాగర్ : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా జరిగాయి. మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్ పార్టీ జెండా ఆవిష్కరించారు. పీఏసీఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, మాజీ ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజకుమారి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు యామిని, పాపిరెడ్డి, సాంబరాజు, అనిల్‌రెడ్డి, రవి, ప్రవీణ్, గణేష్, ప్రశాంత్, అజిత్‌రెడ్డి, మల్లయ్య, కిరణ్, శ్రీను, సంపత్ పాల్గొన్నారు.

వేలేరు : మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మల్లికుదుర్లలో గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రభాకర్ జెండా ఆవిష్కరించి నినాదాలు చేశారు.

శాయంపేట : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండా ఆవిష్కరించి నినాదాలు చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పెద్దకోడెపాక సర్పంచ్ ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఖాతాదారుడు బీమా పొందాలి



బీమా చెక్కు అందజేస్తున్న టీజీబీ జీఎం రమేష్

కమలాపూర్: ప్రతి ఖాతాదారుడు తప్పనిసరిగా బీమా పొంది ఉండి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ దేవరకొండ రమేష్ సూచించారు. మండలంలోని మర్రిపల్లిగూడెంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో బీమా ప్రయోజనాలు, రుణాల సద్వినియోగంపై ఖాతాదారులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీమాతో ధీమాగా ఉండవచ్చని, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో అమలు చేస్తున్న బీమా పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం వంగపల్లికి చెందిన చీర సురేష్ సుమారు నాలుగు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన కుటుంబానికి మంజూరైన రూ.20 లక్షల బీమా చెక్కును బాధిత కుటుంబీకులకు అందించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు కరీంనగర్ రీజనల్ మేనేజర్ ప్రభుదాసు, సీనియర్ మేనేజర్ సాయికృష్ణ, మర్రిపల్లిగూడెం బ్రాంచి మేనేజర్ నరసింహారావు, బ్యాంకు సిబ్బంది అపర్ణ, రాము, ఖాతాదారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి



పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

దామెర: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని తక్కళ్లపహాడ్ ప్రాథమికోన్నత పాఠశాలను మన ఊరు– మనబడి కార్యక్రమంలో భాగంగా రూ. 61 లక్షల వ్యయంతో పునర్నిమాన పనులు పూర్తి చేయగా గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ అబ్దుల్‌హై, ఎంఈఓ రమాదేవి, ఎంపీపీ శంకర్, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ రాజేందర్, ఎంపీటీసీ దుబాసి శ్రీలత, నాయకులు సుధాకర్‌రెడ్డి, పొలెపాక శ్రీనివాస్, ప్రకాశ్‌రెడ్డి, లంక సురేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ



హాసినికి ప్రశంసపత్రం అందజేస్తున్న పాఠశాల యాజమాన్యం

దామెర: మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ కళింగరావు గురువారం తెలిపారు. పాఠశాలలో పదోతరగతి చదువుతున్న హాసిని ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసీలో నిర్వహించిన జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ క్రీడాకారిణిగా ఎంపికైనట్లు తెలిపారు. కాగా పాఠశాల చైర్మన్ నాయినేని సంపత్‌రావు హాసినిని, కోచ్ శ్రీకిరణ్‌ను అభినందించారని చెప్పారు. ప్రిన్సిపల్ స్నిగ్ధ రంజిత్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు లోయర్ల పంపిణీ



ధర్మసాగర్ : మండలంలోని పెద్దపెండ్యాల ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 105 మంది విద్యార్థులకు గురువారం లోయర్లు (ప్యాంట్లు) పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కందికొండ సురేష్ 35 వేలు వెచ్చించి విద్యార్థులకు లోయర్లతో పాటు పాఠశాలకు బీరువాను అందించారు. పాఠశాల హెచ్‌ఎం మల్లారెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాజేందర్, జీహెచ్‌ఎం రామకృష్ణ, ఉపసర్పంచ్, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కమలాపూర్ : మండల కేంద్రానికి చెందిన హుజూరాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలసాని రమేష్‌గౌడ్ తల్లి బాలసాని రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం పరామర్శించారు. రాజేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు చరణ్‌పటేల్, జమ్మికుంట ఏఎంసీ మాజీ చైర్మన్ సమ్మిరెడ్డి, టీపీసీసీ కోఆర్డినేటర్ రవీందర్, నాయకులు ఐలయ్యగౌడ్, ప్రభాకర్, రాజిరెడ్డి, భిక్షపతి, విష్ణుదాసు వంశీధర్‌రావు, రాంశెట్టి మధు, జనగాని శివకృష్ణగౌడ్, బాలపురి కనుకరత్నం, మస్న చంద్రశేఖర్, ఆన్‌కార్ అశోక్, నల్లాల సాంబయ్య, ఆడెపు విజయ పాల్గొన్నారు.